NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమ వారం 19-5-2025

03



## బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

### యూకేలోని వార్విక్ యూనివర్సిటీ లోని పరిశోధనాకేంద్ర ప్రారంభోత్సవం



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ ఆహ్వానం అందింది. లండన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ సర్వీసెస్‌హౌసంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్‌లిమిటెడ్ (పీడీఎస్ఎల్) యూకేలోని వార్విక్ టెక్నాలజీ పార్క్ లో ఏర్పాటు చేసిన తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రపంచంలోనే అతిపెద్ద , విలువైన కారు బ్రాండ్ అయిన మైక్లారెన్, ఆస్టన్ మార్టిన్,హాజాగ్వార్ ల్యాండ్ రోవర్ వంటి ప్రముఖ ఆటో దిగ్గజాలకు ఈ సంస్థ సేవలు అందిస్తోంది. తమ నూతన కేంద్రం ద్వారా ఆటోమోటిక్ డెవలప్‌మెంట్‌హా టెస్టింగ్ కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు పీడీఎస్ఎల్ సంస్థ పేర్కొంది.

నెల 30వ తేదీన యూకేలోని వార్విక్ యూనివర్సిటీ సైన్స్ పార్క్‌లోని పరిశోదన కేంద్రాన్ని కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు పీడీఎస్ఎల్ సంస్థ కేటీఆర్‌కు ఆహ్వానం పంపింది. కేటీఆర్ చేతుల మీదుగా తమ కేంద్రం ప్రారంభం కానుండటం తమకు గర్వకారణమని సంస్థ డైరెక్టర్ క్రాంతి పుప్పాల అన్నారు. కాగా, పీడీఎస్ఎల్ సంస్థ ఆహ్వానించడంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తాను వ్యక్తిగతంగా ఈ ప్రారంభోత్సవానికి హాజరవుతానని తెలిపారు.

## బెట్టేతండా జానపహాడ్ లిఫ్ట్ పనులు పరిశీలించిన మంత్రి ఉత్తం

### కాంట్రాక్టర్ల పై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి

### నతనడకగా సాగుతున్న పనులు





నీలగిరి వార్త పాలకీడు

పాలకుడు మండలంలోని బెట్టేతండా జానపహాడ్ లిఫ్ట్ పనులను పరిశీలించిన భారీ నీటి పారుదల %ు%పౌర సరఫరా శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బెట్టేతండా లిఫ్ట్ 33.83 కోట్ల నిర్మించడం జరుగుతుంది. ఈ లిఫ్ట్ బెట్టేతండా, పాడ్య తండా సజ్జపురం 2041 ఎక్కరాలకి రైతులు ప్రయోజనం పొడుతున్నారు ఒక్క ఎక్కరానికి ఖర్చు 1లక్ష 66వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.జానపహాడ్ లిఫ్ట్ 270కోట్లు వ్యయం తో నిర్మించడం జరుగుతుంది జానపహాడ్ లిఫ్ట్ కింద జానపహాడ్ అలింగాపురం పాలకీడు బత్తలపాలెం యల్లాపురం కోమటి కుంట గుండెబోయినగూడెం గుండ్లపహాడ్ గుండుగుంట్లపాలెం తదితర గ్రామాలకు రైతులకు లబ్ది చేకూరుతుంది అన్నారు, జానపహాడ్ లిఫ్ట్ ని గత ప్రభుత్వం హయాంలో లో 170 కోట్లకు ఎస్టిమేషన్ వేయగా, దీని సామర్థ్యం పెంపు దిశగా 270 కోట్లకు ఎస్టిమేషన్ పెంచడం జరిగింది జరిగింది. ఈ యొక్క లిఫ్ట్ కింద భూములు కోల్పోయిన రైతులకి నష్టపరిహారం డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ లిఫ్ట్ యొక్క పనులు త్వరితగతిన జరగడంలేదని మంత్రి అసహనం వ్యక్తం చేయడం జరిగింది ఈ యొక్క లిఫ్ట్ పనులను నవంబర్ కల్లా కంప్లీట్ చేయాలని మంత్రి కాంట్రాక్టర్ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్ మండల పార్టీ నాయకుడు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ శేషి రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, బాలు నాయక్ మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య

### సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సభ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యం.బినర్సారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్రరావుభవన్ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు, ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా అనేక పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చంద్రరావు ఎలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్య లు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని అన్నారు. ఎలమంచి సీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడటాని జీవించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు ప్రజా పోరాటాలను ఉదృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నియవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్, బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దొంగల హల్ చల్!

### పలువురు వ్యాపారుల ఇండ్లలోచోరీ!

### చాదర్‌ఘాట్ పరిధిలో 75తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు

### కాచిగూడ ఓ వ్యాపారవేత్త ఇంట్లో 2 కిలోల బంగారం,రూ.3 కోట్ల నగదు

### షేక్ పేటలో రూ.40 లక్షల విలువైన బంగారం, డబ్బు, విదేశీ కరెన్సీ



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

హైదరాబాద్‌నగరంలో చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న భారీ చోరీ స్థానికులను షాక్‌కు గురి చేసింది. ఫహిముద్దీన్ అనే వ్యాపారి ఇంట్లో దుండగులు హత్తుకున్న స్వర్ణాభరణాలతో పాటు లక్షల రూపాయల నగదు అపహరించడం సర్వత్రాచర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో 75 తులాల బంగారు ఆభరణాలు,రూ.2.5 లక్షలనగదును అపహరించారని తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే వ్యాపారవేత్త ఫహిముద్దీన్ భార్య అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో శుక్రవారం రాత్రి ఫహిముద్దీన్ తన తల్లిదండ్రులను ఇంట్లో వదిలి ఆసుపత్రికి వెళ్లారు. ఇదే అవకాశంగా భావించిన దుండగులు ఇంటి వెనుక భాగంలో గోడ దాటి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోకి చొరబడిన దొంగలు అత్యంత చాకచక్యంతో వ్యవహరించారని పోలీసులు చెబుతున్నారు. ఫహిముద్దీన్ తల్లిదండ్రులు నిద్రిస్తున్న గదికి బయట నుంచి గొళ్లెం పెట్టి తాళం వేసి చుట్టుపక్కల ఎవరూగుర్తించకుండాజాగ్రత్తగాపనికానిచ్చినట్లు భావిస్తున్నారు. అంతేకాకుండా, చోరీ చేసేముందు ఫ్రిజ్‌లో ఉన్న పండ్లు తిన్నట్లుగా పోలీసులు గుర్తించారు. అనంతరం బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువాను పగులగొట్టి అందులో దాచిన 75 తులాల బంగారు ఆభరణాలు, రూ.2.5 లక్షల నగదును అపహరించారు. బంగారం మాత్రమే కాకుండా,కొన్ని విలువైన డాక్యుమెంట్లు ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా మాయం చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. తెల్లవారుజామున ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన ఫహిముద్దీన్ చోరీ జరిగిన విషయాన్ని గమనించి వెంటనే చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాచిగూడ ఓ వ్యాపారవేత్త ఇంట్లో 2 కిలోల బంగారం,రూ.3 కోట్ల నగదు కాచిగూడలో ఓ వ్యాపారవేత్త ఇంట్లో 2 కిలోల బంగారం, రూ.3 కోట్ల నగదుదొంగిం పబడ్డాయి.కాచిగూడలో హేమరాజ్ అనే వ్యాపారవేత్త ఇంట్లో కూడా భారీ చోరీ జరిగింది దొంగలు ఇంట్లో పనిచేసే పనివాళ్లే దొంగతనానికి పాల్పడ్డారని తెలుస్తుంది.వారు 2 కిలోల బంగారం, రూ.3 కోట్ల నగదును అపహరించారు.

షేక్ పేటలో రూ.40 లక్షల విలువైన బంగారం,డబ్బు,విదేశీ కరెన్సీ

షేక్ పేటలో ఓ ఇంట్లో దాదాపు రూ.40 లక్షల విలువైన బంగారం, డబ్బు, విదేశీ కరెన్సీ దొంగింపబడినట్లు తెలుస్తుంది. ఈ ఘటనలన్నీ హైదరాబాద్ నగరంలో చోరీల పట్ల ప్రజల్లో ఆందోళనను పెంచుతున్నాయి.పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి సునీల్ ఇకలేరు. బండ్లగూడతో విషాద ఛాయలు

### సంతాపం తెలిపిన తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి కార్యవర్గం

### అన్యక్రియలవివరాలు తెలిపిన కుటుంబ సభ్యులు

చెన్నూరి అన్వేషి ,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

తెలంగాణ రాష్ట్ర సేవా సమితి రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్ (55) శనివారం తెల్లవారుజామున ఒంటిగంట ముప్పై నిమిషములకు గుండెపోటుతో మరణించారు. మంచి మనిషి నిగర్వి ఎంతో మందికి విద్య దానం చేసిన దాత. శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ పేరిటఒక సంస్థను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షులుగా పోచంపల్లి రమణా రావు,ప్రధాన కార్యదర్శిగా మంత్రి సునీల్ ఉండి అనేక మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు కాలేజీ ఫీజులు కట్టి చదివించారు. అలాంటి మిత్రుని కోల్పోవడం వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ కు, మరియు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.

వారి అంత్యక్రియలు 20వ తారీకు మంగళవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి అన్నగారు మంత్రి సుధీర్ అమెరికా నుండి రావాల్సిఉన్నన్నందున వారి అంతిమయాత్రలో మంగళవారం 20వ తారీఖున బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ ఇంకా ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులను పరామర్శిన వారిలో పోచంపల్లి రమణారావు,చెన్నూరి లక్ష్మీనరసింహారావు,దేవులపల్లి రంగారావు ,దేవులపల్లి అశోక్ కుమార్ దేవులపల్లి శేషగిరిరావు గూడజయరాం, గూడ రాజేశ్వరరావు, నర్వ రఘు,అక్కిరాజు దుర్గాప్రసాద్ కానాల శ్యామ్ సుందర రావ్, తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు. అంత్యక్రియలు ఎప్పుడు ఎక్కడ జరిగేది వాట్సాప్ లో తెలియజేయడం జరుగుతుందని పోచంపల్లి రామణారావు తెలిపారు.



## గ్రామీణ కళాకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం నందు శ్రీ హనుమాన్ దేవాలయం దగ్గర శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి నల్లగొండ గ్రామ కళాకారులచే శ్రీ శ్రీ శ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బోళ్ళ కొమురయ్య తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమ కళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్లపోశెట్టి తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ ఆడెపు ద్వితీయ చందు తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక జిల్లా అధ్యక్షులు నాయిని సత్యనారాయణరెడ్డి మహాభారత రంగస్థలం కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర దేవరాజు ఉపాధ్యక్షులు సుదగాని రాజమల్లు గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రెడ్డి వెంకటరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ఉపాఅధ్యక్షుడుకనపర్తి హనుమండ్లు మాజి ఎంపీటీసీ పులి సత్యం చందుర్తి కోలాట బృందం అధ్యక్షుడు మర్రి మల్లేశం శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి అధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్ సామాజిక సేవకులు ఏరేటి కమలాకర్ రెడ్డి తూడి లచ్చన్న నల్లగొండ గ్రామ పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి జ్యోతి వెలిగించి కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు అనంతరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ గ్రామీణ కళాకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. 16,17,18 మూడు రోజుల నాటక కళా ప్రదర్శనను మహిళా సంఘాలు అన్ని కుల సంఘాలు ఉద్యోగులు విరాళాలు ఇచ్చిన దాతల మరియు గ్రామ ప్రజల సహకారంతో మరుగున పడిపోతున్న జానపద నాటక రంగస్థలం యక్షగాన వివిధ కళారూపాలకు జీవం పోస్తున్న నల్లగొండ గ్రామ ప్రజలందరికీ కళాకారుల పక్షాన కళాభివందనాలు తెలియజేస్తూ ఈ నాటక ప్రదర్శనను తిలకించడానికి ఇతర గ్రామాల నుండి విచ్చేసిన గ్రామాల ప్రజలందరికీ పేరు పేరునా శతకోటి వందనాలు తెలియజేస్తున్నాను ఇందులో పాత్రధారులు శ్రీరాముడు పెరుమండ్ల శ్రీనివాస్ గౌడ్ దశరథ మహారాజు లెంకల శ్రీకాంత్ యాదవ్ లక్ష్మణుడు కడకుంట్ల శోభన్ ముదిరాజ్ భరతుడు సావనపల్లి రవి రావణుడు సావనపల్లి శ్రీనివాస్ సీత చీకట్ల చంద్రయ్య గౌడ్ కౌసల్య సావనపల్లి చిన్న శ్రీనివాస్ మరీ చుడు ముదం తిరుపతి సుభావుడు దుమ్మ లక్ష్మీరాజాం ఇంద్రజిత్ రాదారపు నవీన్ భరతుడు సవనపల్లి రవి అక్షయుడు ఏడే జగన్ రెడ్డి ఆంజనేయుడు చిర్ర వేణి మల్లేశం ముదిరాజ్, వాలి లెంకల పోచమల్లు యాదవ్ సురస ఎర్రం దేవయ్య లంకిని బీరవేణి భాగయ్య సముద్రుడు కుక్కల శ్రీను సర్పణక దండు చందు జనకుడు కూన లక్ష్మణ్ విభిషనుడు తునికి నర్సయ్య సుమిత్ర కన్నం బాబు అంగదుడు శివ శత్రాఘ్నుడు గుండవేణి రేవంత్ కుంభకర్ణుడు గజ్జల నవీన్ గరిగంటి చంద్రయ్య జంకే మల్లారెడ్డి వీరితోపాటు 30 మంది కళాకారులు పాల్గొన్నారు.



# మంత్రి టీజీ భరత్‌ను కలిసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి

నీలగిరి వార్త :-



యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు, ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి మంత్రి టీజీ భరత్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఆర్యవైశ్య ముద్దు బిడ్డ ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ తనయుడు టీజీ భరత్ యువతకు ఆదర్శం,తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకుని ముందుకు సాగుతున్న టీజీ భరత్,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకోవాలని కోరుకుంటూ టీజీ భరత్ కుటుంబం నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ముక్కోటి దేవతలను వేడుకోవడం జరిగిందని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రసాదం అందజేయడంజరిగిందని అన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన రాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరుల ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చూడ సంజీవులు, శ్రీనివాస్ నాగం ,సిద్ధిరాములు కంచం, సాయిలు ,భాగేష్ ,పెద్ద బోయిన విటల్ తదితరులు పాల్గొన్నారు .

# రతల రామారెడ్డి ఆర్యవైశ్య అన్న సత్రం సేవలు వినియోగించుకోండి

**వలపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా**

**రామ రెడ్డి ఆర్యవైశ్య అన్న సత్రం ఉపాధ్యక్షుడు. %ఒ%కామరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

దక్షిణ కాశీగా పిలువబడుతున్న రాథాల రామారెడ్డి కి వస్తున్న భక్తులకు ఆర్యవైశ్య అన్న సత్రం సేవలను వినియోగించుకోవాలని నూతన బాడీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్న సత్రం ఉపాధ్యక్షుడు వలపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా మాట్లాడుతూ భారతదేశంలో కాశీ తర్వాత అంత మైమాన్విత ప్రాశిష్టమున్న దైవం కాలభైరవుడు ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని రతల రామారెడ్డి లో వెలిశాడు అని. అలాంటి గొప్ప క్షేత్రానికి ఆర్యవైశ్య అన్న సత్రానికి నూతన బాడీ డిసెంబర్లో కోర్టు ద్వారా ఎన్నుకోబడిందని ద్వారా చాలామంది భక్తులకు మరొకసారి తెలియజేయాలని నూతన బాడీ సభ్యులు సమావేశం నిర్వహించి భక్తులు అన్న సత్రం సేవలు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. సత్రం నూతన బాడీ సభ్యులుగా గంజి సతీష్ గుప్తా అధ్యక్షుడు, ఎల్లంకి రాజశేఖర్ ప్రధాన కార్యదర్శిగా ,ఉపాధ్యక్షుడుగా వలిపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా, పడిగల శ్రీనివాస్ ఉప కార్యదర్శిగా, ఉప్పల రమేష్ కోశాధికారిగా నూతన బాడీ ఏర్పడింది. కాబట్టి సేవలు తిరిగి ప్రారంభించామని ఈ సేవలు భక్తులు వినియోగించుకోగలరని నూతన బాడీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# సిరిసిల్ల పట్టణ క్రికెట్ స్టేడియంలో సరదాగా క్రికెట్ ఆడిన విప్ ఆది జిల్లా కలెక్టర్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం సరదాగా క్రికెట్ ఆడిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప ఆర్డీఓ వెంకటేశ్వర్లు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన నాయకులు శాసనసభ్యులు మదన్మోహన్



**మోతి కాంగ్రెస్ నాయకులు తెలియజేయడం జరిగింది**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

స్థానిక సంస్థల సన్నద్ధతలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండల్ మోతే గ్రామంలో గ్రామ కాంగ్రెస్ మీటింగ్‌లో మాజీ సర్పంచ్ రామిరెడ్డి సభ అధ్యక్షతన మీటింగ్‌లో మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ యావత్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిడమే కాకుండా, చిన్న గ్రామమైన మోతీ గ్రామానికి 34 ఇందిరమ్మ ఇల్లులు ఇప్పిచ్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్‌కి దక్కుతుందని, ఈ 34 ఇల్లులు కూడా అత్యంత నిరుపేదలకే గుడిసెలో ఉన్న ,రేకుల షెడ్డులో ఉన్న పేదలకి ఇవ్వడం జరిగిందని మోతే గ్రామం తరపున గ్రామ ప్రజల తరపున గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. అంతేకాకుండా ఈ సమస్య వచ్చిన స్థానిక శాసనసభ్యులు అందుబాటులో ఉంటున్నారని అందుకే వారి ఆదేశానుసారం రానున్న స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎలక్షన్స్ లో మోతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి అధ్యక్షతన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిరెడ్డి,ఈ కార్యక్రమంలో విలేజ్ అధ్యక్షుడు శంకర్రావు, సీడీసీ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుయ్య స్వామి, పాలకేంద్రం ప్రెసిడెంట్ భూయ్య ఈశ్వర్, మండల యూత్ సెక్రెటరీ వై రాజిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, ఎల్లంకి శివారెడ్డి, రవీందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామనిసాయిలు, సీనియర్ నాయకులు దాపర్తి పెంటయ్య, బీసీ నాయకులుభాగలస్వామి పాల్గొనడం జరిగింది.

# జిజిహెచ్ ఆస్పత్రి ఆవరణలో వరల్డ్ క్యాండిల్ లైట్ డే






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిజిహెచ్ ఆస్పత్రి ఆవరణలో ఆదివారం సాయంత్రం క్యాండిల్ లైట్ డే నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడి చనిపోయిన బాధితుల స్మారకార్థం సందర్భంగా ప్రతి ఏటా ఈనెల మూడవ ఆదివారం క్యాండిల్ లైట్ డే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఆసుపత్రి ఆవరణలో కొవ్వొత్తుల ను వెలిగించి ర్యాలీని ఎన్ హెచ్ ఎం డి పి ఓ శ్రీమతి పద్మజా మరియు ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డా. స్నేహ మేడం డాక్టర్ ప్రీతి కమల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆస్పత్రి నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించారు. హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడి చనిపోయిన వ్యక్తుల ఆత్మకు శాంతి కలగాలని వారు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ టి, ఐ సి టి సి కౌన్సిలర్లు మేక నాగరాజు, గోపాల్, మెహరాజ్, ప్రవీణ్, లలిత కుమారి , వర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు రాణి, రమేష్, వై ఆర్ జీ కేర్ డిఆర్పి సుధాకర్, సేవా సంఘం గోపాల్ మరియు సిబ్బంది, ఐ ఎస్ ఆర్ డి ప్రతినిధి రాజేందర్, వివిధ ఎన్జీవోల ఔట్రీచ్ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ సమేత మడేలేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నాయకులు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో జరుగుతున్న "శ్రీశ్రీశ్రీ శీతల దేవి సమేత శ్రీ మడేలేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి సెస్ డైరెక్టర్ దేవరాజం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మండ్లు మాజీ సర్పంచ్ లు ఏష తిరుపతి వేణు యామ తిరుపతి సుమన్ జంకే శ్రీనివాస్ సదానందం విష్ణు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ మరియు గిరిబాబుఆలయ సిబ్బంది ఉన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయం

దేవరకొండ నీలగిరి వార్త

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ నల్గొండ జిల్లా దేవరకొండలో వాసవి క్లబ్ స్థాపించి 25 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి నుండి నేటి వరకు వివిధ సేవా కార్యక్రమాలలో నిమగ్నులై 2020 సంవత్సరము నుండి 2025 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం ఒకరికి మించి ఒకరు కార్యక్రమాలు చేస్తూ దేవరకొండ వాసవి క్లబ్ సేవలను గుర్తించి నేడు వాసవి క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఈరోజు యాదగిరిగుట్టలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా పూర్వ వాసవి క్లబ్ దేవరకొండ ప్రెసిడెంట్ నేటి రీజన్ చైర్మన్ నీలా సంజీవ్ కుమార్ ని ఘనంగా శాలువా మెమంటోతో



సన్మానించటం జరిగింది. ఈ కార్య డిస్టిక్ 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఐఇసి ఆఫీసర్లు వంగవీటి గురుమూర్తి, సింగిరికొండ రవీందర్, కేబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరీనాథ్, దామెర మురళి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి మంగండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ జడ్పిటిసి మాజీ ఉషా గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం మాచపూర్ సంగ గౌడ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాజీ జడ్పిటిసి ఉష గౌడ్.ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు .



లింగంపెట్ మండల మోతే గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త ప్రతాప్ రెడ్డి గారి కుమార్తె వివాహ వేడుకకు తాడ్వాయి మండల కేంద్రంలోని మా గార్డెన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ .

# వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

లింగంపెట్ మండల మోతే గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త ప్రతాప్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు తాడ్వాయి మండల కేంద్రంలోని మా గార్డెన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ .

# వివాహ వేడుకలు పాల్గొన్న నాయకులు వడ్డేపల్లి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో లింగంపేట మండలం అమృత గార్డెన్‌లో జరిగిన బానాపూర్ గ్రామానికి చెందిన మిత్రుడు, సదాశివ రెడ్డి కూతురి వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి .

# తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా యువ నాయకుడు ఎదురు గట్ల సంపత్ గౌడ్ నియామకం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని యువ నాయకుడు . మాజీ గ్రంథాలయ చైర్మన్, మాజీ డిసిసిబి డైరెక్టర్, మాజీ ఫ్యాక్ట్ చైర్మన్, మాజీ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ గౌడ హాస్టల్ డైరెక్టర్ హైదరాబాద్ పలు ఉన్నతమైన పదవులు అనుభవించి అంచలంచెలుగా ఎదిగిన మారుమూల ప్రాంతానికి చెందిన ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ గ్రామానికి సమీపంలో ఉన్న ఐలాపూర్ గ్రామానికి చెందిన సంపత్ గౌడ్ .గత రెండు దశాబ్దాలుగా బిఆర్ఎస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి మొన్న కల్వకుంట్ల కవిత చే తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియామకం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా రెండు దశాబ్దాలుగా నా దృష్టికి వచ్చిన వారిని కచ్చితంగా సమస్య తీర్చి పంపిస్తున్నానని. నాకు ఈ అవకాశం ఇచ్చిన టిఆర్ఎస్ పెద్దలకు ముఖ్యంగా కల్వకుంట్ల కవిత అక్కకు కృతజ్ఞతలు అని సంపత్ గౌడ్ తెలపడం జరిగింది.

## శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వనాథ దేవస్థానంలో ఎమ్మెల్యే సందడి



నీలగిరి వార్త మల్కాజ్గిరి :
శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వనాథ దేవస్థానంలో గాలిగోపురం నిర్మాణం పూర్తయిన సందర్భంగా రేపు గోపురం ఇనాగ్రేషన్ కి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో నేడు ఆలయ దర్శనార్థం దేవాలయానికి వచ్చారు. ఆలయంలో ఆలయ నిర్వహణతో పాటు ఇతర భక్తులని ఉత్సాహపరిచారు. ఆలయ నిర్వాహకులు శ్రీ గంగాధరి కృష్ణ జిఎం రమేష్ కార్యదర్శి శ్రీ గంగాధరి రాజు జంగిలి శివకుమార్ బడే మనోజ్ ఆయనకు సాదర స్వాగతం పలికారు వేద పండితులు చేత హోమంలో పూజ నిర్వహణ లో పాల్గొన్నారు. ఆలయమంతా కలియతిరిగి భక్తులనిఉత్సాహపరిచారు. ఆలయ రాజగోపురం నిర్మాణం కొరకు మాట్లాడుతూ నేను చూసిన ఆలయాలలో మన నియోజకవర్గ పరిధిలోనే ఇలాంటి ఆలయం లేదు అని తెలిపారు. ప్రధాన రోడ్డు లో నుండి చూస్తూ ఉంటే ఇది మన ఆలయం లాగా లేదు ఎక్కడో ఇతర రాష్ట్రాలలో పెద్ద ఆలయం లాగా కనిపిస్తోంది అని తెలిపారు ఆలయంలో ఈ అభివృద్ధిని చూసి నేను చాలా గర్వపడుతున్నాను అని తెలిపారు.భవిష్యత్తులో ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు ఈ విషయమై మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సన్మానించారు..! కార్యక్రమంలో. ఆలయ నిర్వహకులు ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు మరి యు జిఎం రమేష్. గంగాధరి కృష్ణ బడే రాజారాం కొత్తింటి రాజు. కొత్తింటి అశోకు వెధవ్రత్ విజయ్ కుమార్ సామల సత్యనారాయణ. మద్దెల సుధాకర్, జంగిలి శివకుమార్. లక్ష్మీపతి. సువర్ణ లక్ష్మి, బడే మనోజ్, గంటా ప్రవీణ్, చంద్రహాస్, మల్లికార్జున్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, గంగాధరి స్నేహ, గంటా వాసవి, సుకన్య, సునీత, బడే మా లక్ష్మి, పెద్ద సంఖ్యలో భక్తులు. వేద పండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పికిల్ బాల్ కోర్టను ప్రారంభించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ





ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 18):
హస్తినాపురం డివిజన్ టీకేఆర్ కమాన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ పికిల్ బాల్ కోర్టును టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై .. కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా కొంతసేపు షటిల్ ఆడారు. అనంతరం మధు యాష్కి మాట్లాడుతూ క్రీడలు ఎంతగానో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చక్కటి ఉత్తేజ భరితమైన ఆలోచన విధానాన్ని పెంపొందిస్తాయని ప్రతి క్రీడలు స్పోర్ట్స్ గా తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కోటగిరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, షిర్వి గౌతమ్ చంపాపేట, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నెలపాటి రామారావు, గణేష్ నాయక్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దుర్గారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, తోకటి కిరణ్, ఓరుగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నీలగిరివార్త /మే 18/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మండలంలోని సల్కునూర్ క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 1999- 2000, 2003- 2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత స్మృతులను గుర్తు చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకున్నప్పుడే కుటుంబ సభ్యులకు, చదువుకున్న పాఠశాలకు,ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినుకుల బాబురావు, వెంకన్న, గాదె శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస చారి, నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్ ,వీరమల్ల అంజయ్య, మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ భీంసింగ్ నాయక్

**ఆటోలో మర్చిపోయిన 40 వేల రూపాయల నగదు అందించిన ఆటో డ్రైవర్**
**ఆటో డ్రైవర్ నిజాయితీని అభినందిస్తున్న పట్టణ ప్రజలు**
**మర్చిపోయిన డబ్బులు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్యాసింజర్**



దేవరకొండ నీలగిరి వార్త
ఆటో డ్రైవర్ నిజాయితీతో తన ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు పోగొట్టుకున్న 40 వేల రూపాయలు పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రయాణికున్ని గుర్తించి అందించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది శనివారం సాయంత్రం దేవరకొండ మండలం అంబటి వాని గూడెంకి చెందిన దయాకర్ శనివారం స్థానికంగా ఆటో ఎక్కారు. ఆటో దిగేటప్పుడు ఆటోలో తనవెంట తెచ్చుకున్న 40 వేళా రూపాయలు. మరియ భూమి పాస్ బుక్ ను మర్చిపోయారు. వెంటనే ఆటో డ్రైవర్ కొర్ర భీంసింగ్ నాయక్ దయాకర్ని పిలిచి తను మర్చిపోయిన 40 వేళా రూపాయలను.పాస్ బుక్ ను దయాకర్ కి ఆటో డ్రైవర్ ల సమక్షంలో అందించి మానవత్వం చాటుకున్నారు. దయాకర్ చూపిన నిజాయితీని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో సుదర్శన నారసింహ హోమం



నీలగిరి వార్త, సూర్యాపేట:-
మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హోమాన్ని అర్చకులు ముడంబై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఇష్ట కామ్యార్థ సిద్ధి కోసం ఆలయంలో ప్రతి నెల మూడవ ఆదివారం హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో పురాతన ఆలయాలలో ఉత్తర ముఖం కలిగిలిన ఏకైక మహిమాన్విత క్షేత్రం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అని అన్నారు. భక్తుల ఈతి బాధల నివారణకు ఇక్కడ పదకొండు ప్రదక్షిణలు చేసి స్వామి వారికి ముడుపు కడతారని అన్నారు. ఆలయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్, ఛైర్మెన్ గుకంటి రాజబాబు, భక్తులు ముదుంబై సారిక, అంకం భిక్షం మల్లీశ్వరి, మెరెడ్డి సువర్ణ, గవ్వ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డుభద్రత నియమాలను పాటించాలి

**- ఎస్సై ప్రవీణ్ కుమార్**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమకోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక పత్రికప్రకటనలో తెలిపారు. వాహనదారులు రోడ్డుభద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు.మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేసి తమవిలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు.ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారునడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణపత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని, సూచించారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తా యన్నారు.ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం బాధ్యతగాభావించాలన్నారు.

## పోచం మైదాన్ చౌరస్తాలో జల దాన కేంద్రం ప్రారంభం




వరంగల్ సిటీ నీలగిరి వార్త.
జలదానం వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో పోచం మైదాన్ చౌరస్తాలో జలదానం శిబిరం ప్రారంభించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంట రవి , మాజీశాసన సభ్యులు - వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి శ్రీ ఆరూరి రమేష్ , మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ సీతారాం నాయక్ , కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,మాజీ శాసనసభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు , మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లీ శ్రీరాములు పాల్గొన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల యొక్క దాహాన్ని తీర్చడం కోసం డాక్టర్: వన్నాల వెంకటరమణ జల దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లని తాగునీరు అందించి. వందమందికి చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. వాక్ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా జిల్లాలో పాలు సేవ కార్యక్రమలు నిర్వహిస్తూ, ప్రజల మన్నలను పొందుతూ సమాజ సేవలో ముందుకు సాగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ , మాదాసు రాజు, మార్టిన్ లుతార్ , భైరి శ్యామ్ , భైరి మురళి , గోక వెంకట్ , ఆడెపు వెంకటేష్ , సుజాత గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్వీఫ్ , ఎమ్మెల్యే





తాండూరు / మే 18 :
తాండూరులో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో రాజకీయ నేతలు పాల్గొన్నారు. ఆదివారం తాండూరు డివిజన్ పరిధిలో జరిగిన వివాహాలకు ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని వినాయక కాన్వెన్షన్ లో పూసల రోహిత్, గాయత్రి ల వివాహ వేడుకలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై వదు వరులను ఆశీర్వదించారు. తులసి గార్డెన్ లో బషీరాబాద్ గ్రామస్తుల వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో నేతలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ వ్యాపార వేత్త పరిటాల సాంబశివరావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
నగరంలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు వ్యాపారవేత్త పరిటాల సాంబశివరావు.

## జిల్లా మెడికల్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**బీ.సీ.విద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 18



మునగాల:సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ ఓపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఆదివారం ఆయన మునగాలలో మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్ హాస్పటల్లో మాఫియా నడుస్తుందని ఎంబీబీఎస్ ఎండి సర్టిఫికెట్లు లేకున్నా హాస్పటలు పెట్టి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గాలలో కూడా అనుమతులు సరైన పత్రాలు లేకుండా హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లు నడుపుతున్నారని అన్నారు, అవసరం లేకున్నా వివిధ పరీక్షలు నిర్వహించాలంటూ హాస్పటల్ స్కానింగ్ సెంటర్లు ల్యాబ్లు ప్రజల దగ్గర రక్తం పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దోపిడీ జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ఓ నీ సస్పెండ్ చేయాలని ఆయన మీద విచారణ కమిటీ వేసి విచారణ జరపాలని ప్రైవేట్ హాస్పటల్లో డబ్బుల దోపిడి అరికట్టాలని వారానికి ఒకసారి హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లలో ల్యాబ్లలో విచారణ చేసి సరైన ధ్రువ పత్రాలు ఉన్నాయా లేవా అని అలాగే ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు హాస్పటల్లో డబ్బులు చెల్లించక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించి ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 22న వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ గా ప్రధాని ప్రారంభించే సందర్భంగా రైల్వే స్టేషన్ దర్శించిన జిల్లా బిజెపి నాయకులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులచే పునఃప్రారంభానికి సిద్ధమైన అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భవనాన్ని ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు.
ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ ని బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సందర్శించడం జరిగింది.అనంతరం మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ తరహాలో అత్యాధునిక వసతులతో వరంగల్ రైల్వే స్టేషన్ లో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎక్సలేటర్లు, లిఫ్టులు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, ఆధునిక ఆహారశాలలు, వాణిజ్య సముదాయాలు నిర్మించామన్నారు. అదేవిధంగా మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తూ అత్యాధునిక సౌకర్యాలతో మరుగుదొడ్లు సామాగ్రి భద్రపరచుకునే గదులు తాగునీరు ఏటీఎం సౌకర్యాలు కల్పించమన్నారు. అత్యాధునిక వసతి గదులు, ప్లాట్ ఫారాల మీద డిజిటల్ డిస్ప్లే బోర్డులు అందుబాటులో ఉన్నాయని, రైల్వే స్టేషన్ మొత్తం సీసీటీవీ పరిధిలో మెగా ఉంచడంతోపాటు పచ్చదనం, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు.
కార్పోరేట్ తరహాలో ఏసీ వెయిటింగ్ హాల్స్ లాంటి వసతులతో ప్రయాణికులకు సేవలు అందించడం కోసం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 25.41 కోట్ల నిధులతో పునఃప్రారంభానికి సిద్ధమైనదని అన్నారు.2014 -15లో రూ. 258 కోట్లుగా ఉన్న తెలంగాణ రైల్వే బడ్జెట్ కేటాయింపులను కేవలం 10 సంవత్సరాల వ్యవధిలోనే 20 రెట్లు పెంచి 2024- 25 నాటికి రూ.5,070 కోట్లకు చేర్చడం తెలంగాణలో రైల్వే అభివృద్ధి మీద మోదీ ప్రభుత్వానికి నిబద్ధతను తెలియజేస్తుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పేర్కొన్నారు. ఇంతవరకు ఎలాంటి రైలు సౌకర్యం లేని మెదక్, సిద్దిపేట లాంటి ప్రాంతాలకు కూడా కేంద్రం కొత్తగా రైలు సౌకర్యం అందుబాటులోకి తెచ్చిందని ఆదాయపరంగా అనుకూలంగా కాకపోయినా మల్లన్న భక్తుల కోసం కొమరవెల్లిలో నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన కార్యక్రమానికి కూడా ఘనంగా నిర్వహించుకున్నామని రవికుమార్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైల్వేలలో అపూర్వమైన రీతిలో అభివృద్ధి సాధించడానికి మరింతగా కృషి చేస్తామని రాష్ట్రంలో రైల్వే రూపురేఖలను సమూలంగా మార్చివేస్తామని గంట రవికుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్, మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, మరియు రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, గోగికర్ అనిల్ కుమార్ బిజెపి జిల్లా నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపిసీనియర్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను గడువులోగా పూర్తి చేయండి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**సంబంధిత శాఖల అధికారులతో పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఆదివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులైన హాస్పిటల్ బ్లాక్లు, యుటిలిటి బ్లాక్, ధర్మశాల, కిచెన్, డైనింగ్, సెక్యూరిటి, లాండ్రి, ఎక్విప్మెంట్, తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. స్ట్రక్చర్ నిర్మాణ పనులు,స్ట్రామ్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని, మాసోనరీ పనులు 86 శాతం , మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ పనులు 78 శాతం పూర్తయ్యాయని, అధికారులు కలెక్టర్ కు వివరించగా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనుల్లో మరింత వేగం పెంచి ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ మెడికల్ విభాగాలను ఏర్పాటు చేయుటకు అవసరగు స్థలం మెడికల్ పరికరాలు ఎక్కడ అమర్చాలో సంబంధిత మెడికల్ విభాగాల అధిపతులు క్షేత్ర స్థాయిలో భవనంలో పరిశీలించి ఖరారు చేయాలని ఎంజిఎం పర్యవేక్షకులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు కిషోర్, రాంకుమార్ రెడ్డి, టిజిఎంఎస్ ఐడిసి ఈఈ ప్రసాద్, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఎల్ అండ్ టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

ఆర్యవైశ్యులు విద్యా, వైద్య, వ్యాపారం, రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండ, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా భవన నిర్మాణం కొరకు స్థల సేకరణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోటీలో ఉన్నప్పుడు మేనిఫెస్టోలో చెప్పినటువంటి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ శాశ్వత సభ్యత్వాలు ప్రతి మండలంలో 10 సభ్యత్వాలు పేద ఆర్యవైశ్యులకు అందించడం జరిగిందన్నారు. త్వరలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామని, పేద ఆర్యవైశ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. హైదరాబాదులోని ఆర్యవైశ్య హాస్టల్ నుండి అర్హులైన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉచిత వసతి ఏర్పాటు చేపిస్తున్నామని, అదేవిధంగా జిల్లాలో ఉన్న పేద ఆర్యవైశ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్, కోశాధికారి తాతా శ్రీనివాసరావు, ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కొదమూరి కోటేశ్వరరావు, పల్లెర్ల చంద్రశేఖర్, పసుమర్తి కిషోర్, ధారా ధీరజ్, నరేంద్రుల అమర్ గుప్తా, తల్లాడ సాయికుమార్, దివ్వల నాగేశ్వరరావు, తాటిపల్లి సుబ్బారావు, మైలవరపు బసవయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, సుబ్బారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కృషి

**వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయాలని గతంలో కేంద్రాన్ని కోరిన ఎంపీ**

**రైల్వే మంత్రిని పలు మార్లు స్వయంగా కలసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసిన కేంద్ర ప్రభుత్వం.వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్ల అభివృద్ధి విషయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవ ఫలించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ మే 22 వర్చువల్ గా ప్రారంభిస్తున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొనే ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ప్రత్యేక ఆహ్వానం అందింది. పలు విడతల వినతి పత్రాలు సమర్పించి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చూపెడుతున్న ప్రత్యేక చొరవకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అమృత్ భారత్ పనులకు అవరోధాలు ఏర్పడతాయని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి ఎంపీ తన చొరవతో తెరదించింది.ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి కొరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంకల్పించారు. రైల్వేస్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ లో భాగంగా వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ తెలియజేసారు. మొదట 25.41 కోట్లతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ ద్వార ప్రస్తుతం వరంగల్ రైల్వేస్టేషన్ ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా రైల్వేస్టేషన్ ను ప్రారంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రస్తుతం వరంగల్ రైల్వే స్టేషన్ అత్యాధునిక వసతులతో పునఃప్రారంభానికి సిద్ధమైందని ఎంపీ తెలియజేసారు. కాకతీయుల కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మాణం ఉందన్నారు. ఎలివేషన్, విశాలమైన ఫుటవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, వెయిటింగ్ హాల్స్ లాంటి అత్యాధునిక వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ పనులు 40 శాతం పూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని మరో సారి కలసి కోరనున్నట్లు వెల్లడించారు. విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో త్వరితగతిన పూర్తయినందుకు వరంగల్ ప్రజలు ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వచ్చినా ఖబడ్దార్

**మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రతిపక్షంలో ఉన్న ప్రజల తరపున ప్రభుత్వాన్ని వెంటాడుతాం వేటాడుతాం .స్వరాష్ట్రాన్ని సాధించిన వాళ్ళం బెదిరింపులకు భయపడం.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాం .రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ , బీఆర్ఎస్ పార్టీయే

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ , మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేటలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ కార్యాలయాన్ని ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు.అనంతరం పార్టీ డివిజన్ అధ్యక్షులు సదాంత్ గారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు.రామన్నపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి దాస్యం వినయ్ భాస్కర్ గారు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో పార్టీ కార్యక్రమం నిర్వహించాలని చూస్తే అడ్డంకులు సృష్టించినా బెదిరింపులకు గురిచేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఒకటే చెబుతున్నా రానున్న రోజుల్లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. 29వ డివిజన్ ప్రజల ఓట్ల



తో గెలిచి.ఇక్కడి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుదాం.2 సార్లు వారికి రాజకీయ భిక్ష పెట్టింది ఇక్కడి ప్రజలే.రానున్న రోజుల్లో ఇక్కడి ప్రజల అభీష్టం మేరకు పని చేసే వారికి బీ ఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తుంది.29వ డివిజన్లో గత ప్రభుత్వ హయాంలో 27 కోట్ల నిధులతో 344 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1200 పైగా పెన్షన్లు అందించడం జరిగింది .500 మంది ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి ద్వారా 1, 00, 016 రూపాయలు అందించడం జరిగింది..దాదాపు 50 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగింది

ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్ష మేరకు పని చేశా .తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొట్లాడాను ఆ తరువాత క్రమంలో ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సెక్రటరీగా, ప్రభుత్వ చీఫ్ విప్ గా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందే విధంగా కృషి చేశాను.ఎన్నికల్లో ఓడినా నేటికి సైతం ప్రజల కోసం. ప్రజలు తరపున పోరాడుతున్న తెలంగాణ ప్రజల పక్షాన కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది .కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి .. వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది 16 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది.బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్న ప్రజలను బెదిరించాలని చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి. తెలంగాణ ప్రజలు ఎవరు భయపడవద్దు రానున్నది కేసీఆర్ ,బీఆర్ఎస్ పార్టీయే ప్రజల ఆకాంక్షల మీరకు పని చేసేదే బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేష్, నాయకులు షఫీ, రమేష్, చందు, రాజు , తహసిల్, నాగమణి, లక్ష్మి, రహీం, శ్రీను , రూపేష్, నూతనంగా పార్టీ లో చేరిన వారు.బుస్సా శేఖర్, శివ కుమార్, రూపేష్, సాయి ప్రశాంత్, ప్రసాద్, రోహిత్, అభిలాష్, శ్యాం కుమార్, విజయ, అనిత, కుమారి రంజిత, రాధమ్మ, రేణుక, పావని, జ్యోతి తదితరులు ఉన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కేంద్రంలోని చెన్నారావుపేట, ముగ్ధ%శీ%పురం, పాపయ్య పేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జల్లి గ్రామ రైస్ మిల్ ను, నెక్కొండ మండల ధాన్యం కొనుగోలు కేంద్ర, సంగె%శీ% మండలంలోని తీగరాజుపల్లి, కాపుల కనపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుం చి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా! ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. హేవిట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం చేయించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చేపట్టవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ రైస్ మిల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ మిల్లులోని రికార్డులు, ధాన్యం మైచర్ యంత్రాలు, బియ్యాన్ని పరిశీలించారు. రోజుకు వచ్చే ధాన్యం వివరాలు, మిల్లు కెపాసిటీహా అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# లగ్జరీ కారు స్కోడా కోడియాక్ హైదరాబాద్‌లో ఆవిష్కరించిన పీపీఎస్ మోటార్స్




బ్యూరో చీఫ్ నీలగిరి వార్త.

కోడియాక్: రెండోతరం 4%ఇ%4 ఎస్‌యూవీ. లగ్జరీ, స్పోర్టీనెస్ రెండూ సమానంగా ఉండే వాహనం.నగరాల్లోని రోడ్లకు, అన్ని రకాల ప్రాంతాలకు వెళ్లే సామర్థ్యం ఉన్న అల్టిమేట్ లగ్జరీ వాహనం 2.0 టీఎస్ఐతో 150 కిలోవాట్ల సామర్థ్యం, 320 ఎన్ఎం టార్క్. ఏడు గేర్ల డ్యూయల్ క్లచ్ డీఎస్‌జీ ట్రాన్స్‌మిషన్

సరికొత్త డిజైన్, ప్రీమియం స్టైలింగ్. స్పోర్ట్ లైన్, సెలెక్షన్ ఎల్ అండ్ కే ట్రిమ్ ఆప్షన్లలో అందుబాటు రూ.46, 89,000 నుంచి ధర ప్రారంభం.భారతదేశంలో 25ఏళ్లుగా, ప్రపంచవ్యాప్తంగా 130 సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందిన స్కోడా ఇండియా.. కొత్త తరం కోసం స్కోడా కోడియాక్ వాహనాన్ని ఆవిష్కరించింది. ఇది సరికొత్త తరం 4%ఇ%4 ఎస్‌యూవీ. హైదరాబాద్ కొండాపూర్ లోని పీపీఎస్ మోటార్స్ స్కోడా షోరూంలో దీన్ని ఆవిష్కరించారు. 2025 సంవత్సరం స్కోడా ఆటోకి భారతదేశంలో కొత్త యుగానికి తలుపులు తెరిచింది, ఈ యుగంలో ఇది తన తొలి ఉప-4ఎమ్ ఎస్‌యూవీ అయిన కైలాక్ ను విడుదల చేసింది. విశేష రికార్డు ఏడాది కూడా ప్రీమియం పోర్ట్‌ఫోలియోలో బ్రాండ్‌ను కొనసాగిస్తుంది. భారతదేశంలో తన కోడియాక్ లగ్జరీ 4%ఇ%4 ఎస్‌యూవీ ఆవిష్కరణతో.. ఇటు భారత దేశంతో పాటు అంతర్జాతీయంగా కూడారెండో తరానికి కొత్త కోడియక్ చేరువైంది. భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా కూడా ఇది రెండో తరం వాహనం. ఈ సరికొత్త కొడియాక్ కారు లగ్జరీ, రిఫైన్‌మెంట్, ఆఫ్-రోడ్ సామర్థ్యం, రోడ్డు డైనమిక్స్, ఏడు-సీట్లతో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడుతూ, "మార్చి నెలలో మేం భారత దేశంలో ఒక నెల అమ్మకాలలో అత్యధికంగా సాధించాం. కైలాక్‌ను ఆవిష్కరించడం, ఆ తర్వాత కుషాక్, స్లావియాల వల్లే ఇది సాధ్యమైంది. ఈ సంవత్సరం సాధించాలనుకునే అనేక కొత్త రికార్డుల్లో ఇదొకటి. ఉత్పత్తులతో దూకుడుగా వెళ్లాలన్న మా వ్యూహానికి అనుగుణంగా సరికొత్త కోడియాక్ ఆవిష్కరణతో.. స్కోడా కార్ల విలాసం, సాంకేతిక ముందడుగుతో మా ఉత్పత్తుల శ్రేణి మరో స్థాయికి ఎదిగింది. ఆక్టేవియా, సూపర్బ్‌లాగే ఇప్పుడు కోడియాక్ కూడా మాకు ఒక వారసత్వ పేరుగా అభివృద్ధి చెందింది. నగరాల్లోని రోడ్లతో పాటు ఎలాంటి భూభాగం మీదైనా వెళ్లగలిగే అద్భుతమైన రికార్డు, హ్యాండ్లింగ్‌ను ఇది అందిస్తుంది" అని చెప్పారు. కారు ఆవిష్కరణను పురస్కరించుకుని పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, ఈ సందర్భంగా పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, "స్కోడా సంస్థ నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రీమియం ఎస్‌యూవీ సరికొత్త స్కోడా కోడియాక్‌ను పరిచయం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. అసాధారణ డ్రైవింగ్ అనుభవాన్ని ఇచ్చేలా రూపొందిన ఈ కొత్త కోడియాక్‌లో అత్యాధునిక టెక్నాలజీ, ప్రీమియం ఫీచర్లు, బోల్డ్, డైనమిక్ డిజైన్.. అన్నీ ఉన్నాయి. ఈ ఆవిష్కరణతో ప్రీమియం ఎస్‌యూవీ సెగ్మెంటుల పీపీఎస్ స్కోడా స్థానం మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం ఉంది. కొత్త కోడియక్‌కు ఇప్పటికే లభిస్తున్న ఆదరణ మాకెంతో ప్రోత్సాహకరంగా ఉంది. మా కస్టమర్లు మా మీద ఉంచిన విశ్వాసానికి, ఈ అద్భుతమైన స్పందనకు ఎప్పటికీ వారికి కృతజ్ఞులుగానే ఉంటాము" అన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, చైల్డ్ లైన్



హనుమకొండ నీలగిరి వార్త.

ఆదివారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట ప్రాంతంలో కళ్యాణ మండపంలో మైనర్ బాలికకు వివాహం జరు గుతున్నట్లుగా పోలీసులకు అందిన సమాచారంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం పోలీసులు, చైల్డ్ లైన్ అధికారులు సంయుక్తంగా బాల్య వివాహం జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని బాల్య వివాహాన్ని అడ్డుకొని మైనర్లయిన బాల బాలికను రక్షించి.. ఇరువురు మైనర్ల తల్లిదండ్రులను సి. డబ్ల్యూ.సి ముందు హాజరు పరిచి,తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ఆర్ఎంపి, పిఎంపిలు ప్రథమ చికిత్సా వైద్యం మాత్రమే చేయాలి



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

ఆర్ఎంపి, పిఎంపిలు ప్రథమ చికిత్సా వైద్యం మాత్రమే చేయాలని ఇల్లందు డివిజన్ నూతన అధ్యక్షులు కాంతారావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆర్ఎంపి, పిఎంపిలు ప్రభుత్వా నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలని అర్హతకు మించి వైద్యం చేయరాదని తెలిపారు. గ్రామీణ వైద్యుల సహాయ సంఘం సమావేశం జూన్ 1న నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్ పాషా, కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి పివి భద్రం , సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శులు రవికుమార్, లక్ష్మణ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీనియర్ వైద్యులు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండేటి నరేందర్ అక్రమ అరెస్టును ఖండించిన బీ అర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి మేయర్,వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నపూనేని నరేందర్ తెలిపారు. గుండేటి నరేందర్ పై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదు అన్నారు.బేషరతుగా గుండేటి నరేంద్ర కుమార్ ను విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు..రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఇదొక పన్నాగమని ఇదే కాకుండా తూర్పు నియోజకవర్గంలో ఇలాంటి ఎస్సీ ఎస్టీ కేసులను సృష్టించి పెట్టినవి ఇంతకు ముందు కూడా చాలా ఉన్నాయని..వాటికి కూడా అధికారులు స్పందించి ప్రత్యేకవిచారణజరపాలనిఆయన అన్నారు..

# కాంగ్రెస్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అక్రమ అరెస్టు

## ఖండించిన బిజెపి నేత వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఓ సిటీ క్యాంపు కార్యాలయం ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా అరెస్టు చేసి మిల్స్ కాలని పోలీసు స్టేషన్ కు తరలించడానన్ని ఖండిస్తున్నాం. సొంత పార్టీ మహిళా నాయకురాలు పేరుతో పోలీసులు అరెస్టు చేయడం సరికాదని బేషరతుగా నరేంద్ర కుమార్ ను విడుదల చేయాలని సిపి స్పందించి..వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.

# ఈ నెలలో పెన్షన్లు రానివారు లైఫ్ సర్టిఫికెట్లు భద్రాచలం ఎస్ టి ఓకి అందజేయాలి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వక పెన్షన్లు నిలిచినటువంటి వారు ఈ నెలలో మిడిల్ ఆఫ్ ది మంత్ లో ఈ నెల 15 నాటికి సబ్మిట్ చేసిన 69మందికి ఆగిపోయిన వారికిరెండవ లిస్ట్ కూడా వచ్చింది. వారికి వారి ఖాతాలలో ఈ రెండు రోజుల్లో పెన్షన్లు జమవుతాయి. కావున మిగిలి ఉన్న లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వని విశ్రాంత ఉద్యోగులు త్వరితగతిన భద్రాచలం ఎస్ టి ఓ కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా సబ్మిట్ చేయగలరు. లేనియెడల పెన్షన్లు నిలిచిపోతాయి కావున భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోనిరాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఈ నెలలో పెన్షన్లు నిలిచిపోయిన వారు వెంటనే సమర్పించి పెన్షన్లు పొందవచ్చునని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు .ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి. ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. %బూ%. రాజబాబు. మాదిరెడ్డి రామ్మోహనరావు. ఐవివి సత్యనారాయణ. నాళం సత్యనారాయణ.పంపన సత్యనారాయణ.అక్కయ్య.విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. సుధాకర్ రెడ్డి. దీకొండ వెంకటేశ్వర్లు. చుక్కా రాంబాబు. %వీ%.. కిషన్ రావు. బంధు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయం



దేవరకొండ నీలగిరి వార్త

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ నల్గొండ జిల్లా దేవరకొండలో వాసవి క్లబ్ స్థాపించి 25 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి నుండి నేటి వరకు వివిధ సేవా కార్యక్రమాలలో నిమగ్నులై 2020 సం వత్సరము నుండి 2025 సంవత్సరం వరకు ప్రతి సం వత్సరం ఒకరికి మించి ఒకరు కార్యక్రమాలు చేస్తూ దేవర కొండ వాసవి క్లబ్ సేవలను గుర్తించి నేడు వాసవి క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఈరోజు యాదగిరి గుట్టలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా పూర్వ వాసవి క్లబ్ దేవరకొండ ప్రెసిడెంట్ నేటి రీజన్ చైర్మన్ నీలా సంజీవ్ కుమార్ ని ఘనంగా శాలువా మెమంటోతో సన్మానించటం జరిగింది. ఈ కార్య డిస్టిక్ 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఐఇసి ఆఫీసర్లు వంగవీటి గురుమూర్తి, సింగిరికొండ రవీందర్, కేబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరీనాథ్, దామెర మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కృషి

## రైల్వే మంత్రిని పలు మార్లు స్వయంగా కలసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసిన కేంద్ర ప్రభుత్వం.వరంగల్, కాజీపేట రైల్వేస్టే షన్ల అభివృద్ధి విషయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవ ఫలించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ మే 22 వర్చువల్ గా ప్రారంభిస్తున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొనే ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ప్రత్యేక ఆహ్వానం అందింది. పలు విడతల వినతి పత్రాలు సమర్పించి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చూపెడుతున్న ప్రత్యేక చొరవకు కేంద్ర ప్రభుత్వం సాను కూలంగా స్పందించింది. అమృత్ భారత్ పనులకు అవరో ధాలు ఏర్పడతాయని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి ఎంపీ తన చొరవతో తెరదించింది.ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వరంగల్ – కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి కొరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంకల్పించారు. రైల్వేస్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ లో భాగంగా వరంగల్ – కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ తెలియజేసారు. మొదట 25.41 కోట్లతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ ద్వార ప్రస్తుతం వరంగల్ రైల్వేస్టేషన్ ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా రైల్వేస్టేషన్ ను ప్రారంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రస్తుతం వరంగల్ రైల్వే స్టేషన్ అత్యాధునిక వసతులతో పునఃప్రారంభానికి సిద్ధమైందని ఎంపీ తెలియజేసారు. కాకతీయుల కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మాణం ఉందన్నారు. ఎలివేషన్, విశాలమైన ఫుటవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, వెయిటింగ్ హాల్స్ లాంటి అత్యాధునిక వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ పనులు 40 శాతం పూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని మరో సారి కలసి కోరనున్నట్లు వెల్లడించారు. విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో త్వరితగతిన పూర్తయినందుకు వరంగల్ ప్రజలు ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాటకీయ పరిణామాల మధ్య 20వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అరెస్టు

**అత్యాచార యత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు**

**తూర్పులో కాంగ్రెస్ లో విభేదాలు బట్టబయలు.**

**తూర్పు కాంగ్రెస్ లో అసలు ఏం జరుగుతుంది**

**తూర్పు కాంగ్రెస్ పరిస్థితిలపై దృష్టి పెట్టని అధిష్టానం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి నగరంలోని 20వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రస్తుత కార్పొరేటర్ గుండేటి నరేందర్ ని ఈ ఉదయం మిల్స్ కాలనీ పోలీసులు ఓ మహిళా ఫిర్యాదు మేరకు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం 20వ డివిజన్ చెందిన కాంగ్రెస్ నాయకురాలు నమిండ్ల లావణ్య మాదిగను ఆ డివిజన్ కార్పొరేటర్ అయిన నరేందర్ తనను ఇంటికి పిలిపించుకొని అసభ్య పదజాలంతో కులం పేరుతో దూషించి తనపై అత్యాచార యత్నం చేయడానికి ఎత్తించాడని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేసింది. లావణ్య ఫిర్యాదు మేరకు 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ను మిస్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు విషయం తెలుసుకున్న ఆ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు మాజీ మంత్రి వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్ స్టేషన్కు చేరుకొని తమ నాయకుడిని ఉద్దేశపూర్వకంగానే అక్రమంగా అరెస్టు చేశారని తమ నాయకుడు గత నాలుగు దశాబ్దాలుగా అనుభవం గల మచ్చలేని నాయకుడని కావాలని కేసులో ఇరికించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులకు రక్షణ లేకుండా పోయిందని తూర్పు కాంగ్రెస్లో నియంత పోకడలు ఎక్కువయ్యాయని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను కాదని ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని. పార్టీలో మా పరిస్థితి ఏమిటి అడిగినందుకు కాంగ్రెస్ కార్యకర్తలపై కక్షగట్టి కేసులు అక్రమ బనాయిస్తున్నారని. ఇలాంటి చర్యలు ఇట్లాగే కొనసాగితే తూర్పు కాంగ్రెస్ లో కార్యకర్తలు ఎవరు మిగలరని రాబోవు కార్పొరేషన్ ఎన్నికల సమయానికి పరిస్థితులు ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో మనగాడ కష్టమేనని ఇప్పటికైనా అధిష్టానం కలుగజేసుకొని తూర్పు కాంగ్రెస్లో పరిస్థితులను చక్కదిద్దాలని పార్టీ సీనియర్ నాయకులు వాపోతున్నారు. కార్పొరేటర్ అరెస్టును పార్టీలకు అతీతంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్పందిస్తూ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ను అరెస్టు అక్రమమని తూర్పులో కాంగ్రెస్ పార్టీ చేసే తప్పులను నిలదీస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆ కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ నాయకులకే రక్షణ లేకుండా పోయిందని పోలీసులు వెంటనే నిజా నిజాలు చేసి అక్రమ కేసులను ఎత్తివేయాలని కాంగ్రెస్ చర్యలను ఖండించారు. బి ఆర్ ఎస్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అరెస్టుపై స్పందిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తూర్పులో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని తూర్పులో చేస్తున్న అక్రమాలను నిలదీస్తే సొంత పార్టీని వారిని సైతం అరెస్టు చేస్తున్నారని సామాన్యుల పరిస్థితి ఏంటి అని



20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ పై అక్రమ కేసులు బనాయించారని వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చి కార్పొరేటర్ ను విడుదల చేయాలని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ ముందు కార్పొరేటర్ పద్మశాలి సామాజిక వర్గానికి చెందినవాడు కావడంతో పద్మశాలి సంఘం సభ్యులు తానా ముందు బైఠాయించి అక్రమ కేసులు ఎత్తివేయాలని తమ నాయకుడిని వెంటనే విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. సాయంత్రం మిల్స్ కాలనీ పోలీసులు ఇద్దరిపూచికత తో బెయిల్ పై కార్పొరేటర్ ఉండేటి నరేందర్ ను బెల్ పై విడుదల చేశారు.

# జిజిహెచ్ ఆస్పత్రి ఆవరణలో వరల్డ్ క్యాండిల్ లైట్ డే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిజిహెచ్ ఆస్పత్రి ఆవరణలో ఆదివారం సాయంత్రం క్యాండిల్ లైట్ డే నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడి చనిపోయిన బాధితుల స్మారకార్థం సందర్భంగా ప్రతి ఏటా ఈనెల మూడవ ఆదివారం క్యాండిల్ లైట్ డే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఆసుపత్రి ఆవరణలో కొవ్వొత్తుల ను వెలిగించి ర్యాలీని ఎన్ హెచ్ ఎం డి పి ఓ శ్రీమతి పద్మజా మరియు ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డా. స్నేహ మేడం



డాక్టర్ ప్రీతి కమల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆస్పత్రి నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించారు. హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడి చనిపోయిన వ్యక్తుల ఆత్మకు శాంతి కలగాలని వారు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ టి, ఐ సి టి సి కౌన్సిలర్లు మేక నాగరాజు, గోపాల్, మెహరాజ్, ప్రవీణ్, లలిత కుమారి , వర్ల్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు రాణి, రమేష్, వై ఆర్ జీ కేర్ డిఆర్పి సుధాకర్, సేవా సంఘం గోపాల్ మరియు సిబ్బంది, ఐ ఎస్ ఆర్ డి ప్రతినిధి రాజేందర్, వివిధ ఎన్జీవోల ఔట్రీచ్ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ సమేత మడేలేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో జరుగుతున్న "శ్రీశ్రీశ్రీ శీతల దేవి సమేత శ్రీ మడేలేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి సెస్ డైరెక్టర్ దేవరాజం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మండ్లు మాజీ సర్పంచ్ లు ఏష తిరుపతి వేణు యామ తిరుపతి సుమన్ జంకే శ్రీనివాస్ సదానందం విష్ణు రజక



సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం శ్రీరాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ మరియు గిరిబాబుఆలయ సిబ్బంది ఉన్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్విఫ్ , ఎమ్మెల్యే





తాండూరు / మే 18 :

తాండూరులో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో రాజకీయ నేతలు పాల్గొన్నారు. ఆదివారం తాండూరు డివిజన్ పరిధిలో జరిగిన వివాహాలకు ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని వినాయక కాన్వెన్షన్ లో పూసల రోహిత్, గాయత్రి ల వివాహ వేడుకలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై వదు వరులను ఆశీర్వదించారు. తులసి గార్డెన్ లో బషీరాబాద్ గ్రామస్తుల వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో నేతలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ వ్యాపార వేత్త పరిటాల సాంబశివరావు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

నగరంలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు వ్యాపారవేత్త పరిటాల సాంబశివరావు.

# జిల్లా మెడికల్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 18

మునగాల:సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ ఓపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు,ఆదివారం ఆయన మున గాలలో మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్ హాస్పటల్లో మాఫియా నడుస్తుందని ఎంబీబీఎస్ ఎండి సర్టిఫికె ట్లు లేకున్నా హాస్పటలు పెట్టి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గాలలో కూడా అనుమతులు సరైన పత్రాలు లేకుండా హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లు నడుపుతున్నారని అన్నారు, అవసరం లేకున్నా వివిధ పరీ క్షలు నిర్వహించాలంటూ హాస్పటల్ స్కానింగ్ సెంటర్లు ల్యాబ్లు ప్రజల దగ్గర రక్తం పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దోపిడీ జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవ హరిస్తున్న సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ఓ నీ సస్పెండ్ చేయాలని ఆయన మీద విచారణ కమిటీ వేసి విచారణ జరపాలని ప్రైవేట్ హాస్పటల్లో డబ్బుల దోపిడి అరికట్టాలని వారానికి ఒకసారి హాస్ప టల్లో స్కానింగ్ సెంటర్లలో ల్యాబ్లలో విచారణ చేసి సరైన ధ్రువ పత్రాలు ఉన్నాయా లేవా అని అలాగే ఫీజుల దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు హాస్పటల్లో డబ్బులు చెల్లించక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించి ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.